# బెస్ట్ ప్రైస్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్లోనూ బిగ్ బిలియన్ డేస్ ఆఫర్లు

# రెడీ అవుతున్న రిటైలర్లు, ఎంఎస్ఎంఈలు

–ప్యాకేజ్డ్ ఫుడ్, హోంకేర్, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్స్, అప్లియెన్సెస్, జనరల్ మర్చండైజ్ కేటగిరీల్లో బెస్ట్‌ప్రైజ్ ప్రత్యేకమైన ఆఫర్లు ఇవ్వనుంది. దేశవ్యాప్తంగా ఉన్న 28 స్టోర్లతోపాటు బెస్ట్ ప్రైస్ యాప్, వెబ్‌సైట్లోనూ ఆఫర్లను సొంతం చేసుకోవచ్చు.
– అప్పారెల్, ఫుట్‌వేర్ సెగ్మెంట్లలోని లక్ష ప్రొడక్టులపై ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్ 16 నగరాల్లో రిటైలర్లకు ఆకర్షణీయమైన డీల్స్ అందించనుంది.

బెంగళూరు – October 13, 2020: ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌తోపాటు బెస్ట్‌ప్రైజ్, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌లు బిగ్‌బిలియన్ డేస్ ద్వారా భారత్‌లోని లక్షలాది మంది రిటైలర్లకు, చిన్న వ్యాపారాలకు పండగ సంతోషాలను పంచనున్నాయి. ఈ నెల 16 నుంచి 21 వరకు బిగ్ బిలియన్ డేస్ నిర్వహిస్తారు.

దేశవ్యాప్తంగా ఉన్న 28 బెస్ట్ ప్రైజ్ క్యాష్ అండ్ క్యారీ స్టోర్లలో బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా 45 కేటగిరీల్లోని 200 బ్రాండ్లకు చెందిన 800 ప్రొడక్టులపై ఆకర్షణీయమైన ఆఫర్లు ఇస్తారు. బెస్ట్ ప్రైమ్ సభ్యులు నేరుగా స్టోర్లకు వెళ్లొచ్చు లేదా బెస్ట్ ప్రైజ్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆర్డర్ ఇవ్వొచ్చు. ప్యాకేజ్డ్ ఫుడ్, హోంకేర్, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్స్, అప్లయెన్సెస్, జనరల్ మర్చండైజ్ వంటి అన్ని కేటగిరీల్లో తగ్గింపులను పొందవచ్చు.

ప్రస్తుతం 16 నగరాల్లో సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్ రెడ్‌టేప్, డ్యూక్, నీవా, క్లోవియావంటి బ్రాండ్ల ప్రొడక్టులపై బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా డిస్కౌంట్లు ఇస్తోంది. ఫ్యాషన్ యాక్సెసరీల కోసం కొత్త కేటగిరీని కూడా తీసుకొచ్చింది. తిరుపూర్, సూరత్, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, కాన్పూర్, లూధియానాలకు మేజర్ బ్రాండుల ఫుట్వేర్, క్లాతింగ్ సెగ్మెంట్లలో 30 వేల కొత్త స్టైల్స్‌ను అందుబాటులోకి తెచ్చింది.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్ ద్వారా మొదటిసారి కొనేవారు అదనంగా 10 శాతం పొదుపు చేయవచ్చు. ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయి.

ఈ సందర్భంగా ఫ్లిట్‌కార్ట్ హోల్ అండ్ వాల్‌మార్ట్ ఇండియా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ ''బిగ్ బిలియన్ డేస్ ప్రయోజనాలకు మా బీ2బీ బిజినెస్‌లకు, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్,

బెస్ట్‌ప్రైజ్‌లకు తొలిసారిగా అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఫ్లిప్‌కార్ట్, వాల్‌మార్ట్ ఇండియా సమష్టి కృషి వల్ల ఈ ప్రత్యేకమైన ఆఫర్ అందుబాటులోకి వచ్చింది. రిటైలర్లు తమ అమ్మకాలను, లాభాలను పెంచుకోవడానికి ఇది మంచి అవకాశం. బిగ్ బిలియన్ డేస్ వల్ల మా బీ2బీ కస్టమర్లకు కూడా ఎంతో ఆదాయం వస్తుందనేది మా నమ్మకం. పండగ సంతోషం దక్కడంతోపాటు మన ఎకానమీకి ఎంతో మేలు కలుగుతుంది”అని ఆయన వివరించారు.

బెస్ట్ ప్రైజ్ క్యాష్ అండ్ క్యారీ స్టోర్లు నిర్వహించే వాల్‌మార్ట్ ఇండియా ప్రైవేటును ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గత జులైలో విలీనం చేసుకుంది.  వాల్‌మార్ట్‌కు హోల్‌సేల్ సెగ్మెంట్‌పై ఉన్న పట్టు కంపెనీకి ఉపయోగపడుతుంది. కిరాణాలకు, ఎంఎస్ఎంఈలకు మరింత మేలు జరుగుతుంది.

బిగ్ బిలియన్ డేస్ ద్వారా ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, బెస్ట్‌ప్రైజ్ స్టోర్లు రిటైల్ ఎకోసిస్టమ్‌కు ఆకర్షణీయమైన ఆఫర్లు ఇవ్వాలని నిర్ణయించాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా పండగ సమయంలో ఎంఎస్ఎంఈలు ఎంతో అభివృద్ధి చెందుతాయి.

## About the Flipkart Group

The Flipkart Group is one of India's leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, and PhonePe. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants and small businesses to be a part of India's e-commerce revolution, with a registered customer base of over 250 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize e-commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem and empower generations of entrepreneurs and MSMEs has inspired us to innovate on many industry firsts. The recent launch of Flipkart Wholesale, our new digital marketplace, is a testament to our commitment to accelerate the growth of kiranas and MSMEs in India. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations that have made online shopping more accessible and affordable for millions of Indians. Together with Myntra, which holds a prominent position in the online fashion market, PhonePe, India's fastest growing digital payments platform, and now Flipkart Wholesale, the Flipkart Group will continue to steer the transformation of commerce in India through technology.

For more information, please write to media@flipkart.com